# ప్రఖ్యాత ఫ్రెంచ్ యోగా టీచర్ శ్రీమతి షార్లెట్ చోపిన్‌తో ప్రధాన మంత్రి సమావేశం

జూలై 14, 2023

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 14 జూలై 2023న పారిస్‌లో ప్రఖ్యాత ఫ్రెంచ్ యోగా టీచర్ శ్రీమతి షార్లెట్ చోపిన్‌ని కలిశారు.

యోగాపై శ్రీమతి చోపిన్‌కి ఉన్న ప్రగాఢ విశ్వాసం మరియు ఫ్రాన్స్‌లో యోగా ప్రమోషన్‌లో ఆమె చేసిన కృషిని ప్రధాన మంత్రి ప్రశంసించారు.

యోగా ఆనందాన్ని మరియు సంపూర్ణ శ్రేయస్సును ఎలా ప్రోత్సహిస్తుంది అనే దానిపై శ్రీమతి చోపిన్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల కారణంగా యోగాపై పెరిగిన ఆసక్తిపై కూడా వారు అభిప్రాయాలను పంచుకున్నారు.

**పారిస్**
**జూలై 14, 2023**